‘తోతాపురి’ టన్ను రూ.12 వేలు

పరిశ్రమల యాజమాన్యం రైతుల నుంచే మామిడి కొనుగోలు చేయాలి : కలెక్టర్

మామిడి ధర నిర్ణయంపై మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): మామిడి రైతులు, మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం తోతాపురి మామిడికి ధర టన్నుకు రూ.12 వేలుగా నిర్ణయించడం జరిగిందని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, డాక్టర్ కె.మురళి మోహన్‌తో కలసి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సంఘాల నాయకులు, మామిడి పరిశ్రమల యాజమాన్యంతో తోతాపురి మామిడి ధర నిర్ణయంపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ జిల్లాలో అత్యధికంగా తోతాపురి మామిడి పంట ఎక్కువగా రావడం జరుగుతుందని, తోతాపూరి మామిడికి గిట్టుబాటు ధరకు సంబంధించి మామిడి రైతులు, మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలకు ఉన్న సమస్యలు వారు చెప్పడం జరిగిందని తెలిపారు. మామిడిరైతులు, పరిశ్రమ యాజమాన్యం ఇద్దరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తోతాపురికి టన్నుకు రూ.12వేలుగా నిర్ణయించడం జరిగిందని, రైతుల గురించి మామిడి గుజ్జు యాజమాన్యం ఆలోచించాలన్నారు. రైతుల నుంచే మామిడి కొనుగోలు చేయాలని తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ తోతాపూరి మామిడి రకానికి గిట్టుబాటు ధర కల్పించే విషయంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, రైతులతో పాటు ప్రాసెసింగ్ పరిశ్రమల వారు కూడా పరిశ్రమలు నిర్వహించేందుకు అనుగుణంగా ఇద్దరికీ సామరస్యంగా ఉంటుందని టన్నుకు రూ.12 వేలుగా జిల్లా కలెక్టర్ గారు నిర్ణయించడం జరిగిందన్నారు. అటు యాజమాన్యం ఇటు మామిడి రైతులు ఇద్దరు బాగుండాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. తమిళనాడు ప్రభుత్వంతో కూడా మామిడి రైతులకు గిట్టుబాటు ధర గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ మాట్లాడుతూ జిల్లాలో మామిడి పంట సాగు అధికంగా ఉన్నదని ఇందులో ప్రధానంగా ప్రాసెసింగ్‌కు అవసరమైన తోతాపురి రకం ఎక్కువగా రావడం జరుగుతుందన్నారు. జిల్లాలో మామిడి పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులకు పరిశ్రమల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాజమాన్యం చూడాలని, రైతులు కూడా మామిడి పరిశ్రమల యాజమాన్యానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో గుజ్జు పరిశ్రమల యాజమాన్యం పరిశ్రమల నిర్వహణలో ఉన్న సమస్యలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేల దష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ కంపెనీలలో ఇప్పటికే ఎక్కువగా గుజ్జు నిల్వ ఉందని, మామిడి గుజ్జుకు డిమాండ్ తగ్గిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు, తిరుపతి జిల్లాల ఉద్యానశాఖ డిడిలు మధుసూదన్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, రైతు సంఘ నాయకులు, మామిడి గుజ్జు పరిశ్రమల యజమాన్యం పాల్గొన్నారు.

మామిడి ధర నిర్ణయంలో కలెక్టర్ చొరవ అభినందనీయం

సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

చిత్తూరు అర్బన్: జిల్లాలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో రైతు సంఘాలు పలు దఫాలుగా విజ్ఞప్తి మేరకు కలెక్టర్ చొరవ అభినందనీయమని మంగళవారం రైతు సంఘాలతో పరిశ్రమలు యాజమాన్యంతో జరిగిన సమావేశంలో తోతాపురి మామిడి టన్నుకు రూ.12వేలు ధర నిర్ణయించడం అభినందనీయమని, ఇందులో కలెక్టర్ చొరవ చెప్పుకోదగ్గదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి పరిశ్రమకు వెళ్లి పరిశీలించి వారితో మాట్లాడిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదన్నారు. అయితే గతంలో కూడా నిర్ణయించిన ధర ప్రకారం యాజమాన్యాలు అమలు చేయలేదని, కలెక్టర్ నిర్ణయం ధరకు అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని ప్రతి పరిశ్రమ వద్ద తహశీల్దార్ అధికారిని ఏర్పాటు చేస్తామని తెలపడం గొప్ప విషయమన్నారు. కలెక్టర్ పదర్శించిన చొరవను సిపిఎం చిత్తూరు జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు.

ఒక రైతుకు ఒక బస్తానే..!

- వేరుశనగ విత్తన సరఫరాలో భారీగా కోత....
- జిల్లా కేటాయింపుల 40 శాతం తగ్గింపు...
- గత ఏడాది 40,338 క్వింటాళ్లు పంపిణీ
- ప్రస్తుతం 26,350 క్వింటాళ్లు మాత్రమే..
- నేటి నుంచి వేరుశనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్లు

రామకుప్పంలో రైతులకు చిరు ధాన్యాలను పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులకు వ్యవసాయ శాఖ ఇప్పటినుంచే చుక్కలు చూపిస్తోంది. రాయలసీమలో ప్రధాన పంటగా సాగయ్యే వేరుశనగ విత్తన రాయితీ సరఫరాలో గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసారి 2025లో వ్యవసాయ శాఖ విత్తనాల సరఫరాలో 40శాతం మేర భారీగా కోత విధించింది. రైతులకు అందించాల్సిన సరఫరా పరిమాణంలో గాని విత్తనాలు తగ్గించేశారు. ఇవే కాదు మిగిలిన అన్ని రకాల విత్తనాలను కోతపెట్టేశారు. పప్పు ధాన్యాల విత్తనాలు ప్రోత్సహించాలంటూనే విత్తనాల పంపిణీని తగ్గించారు. పచ్చిరొట్టి విత్తనాల సరఫరాల గాని జిల్లాలో ఇదే పరిస్థితి.

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): చిత్తూరు జిల్లాలో 2024 గత సంవత్సరంలో 40,338 క్వింటాళ్లు విత్తనం పంపిణీ చేయగా ఈ సంవత్సరం 26,350 క్వింటాళ్లు మాత్రమే పరిమితం చేశారు. ఈ సంవత్సరం 40 శాతం మేర రైతులకు సబ్సిడీతో పంపిణీ చేయాల్సిన వేరుశనగ విత్తనాలను భారీగా తగ్గించేశారు. గత కొన్నేళ్లుగా రైతులకు 40శాతంతో రాయితీ విత్తనాలు సరఫరా చేస్తున్నారు ఈ సంవత్సరం దాన్ని 30 శాతానికి తగ్గించేశారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తగ్గించిన భారం రైతులపైనే పనుంది. ఈసారి వర్షాలు సకాలంలో పడుతుండడంతో ఎక్కువ మంది రైతులు వేరుశనగ పంట వేయాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తనాలు సరఫరాలో భారీగా కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ విత్తన సరఫరాలు భారీగా కోత విత్తిస్తే ఉన్నట్టుండి రైతులు వేరుశనగ విత్తనాలకు ఎక్కడినుండి తెచ్చుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

30 కిలోలు ఇస్తే ఎలా...?

ఒక ఎకరా వేరుశనగ ఎత్తాలంటే ఎకరాకు 90 కిలోల నుండి 120 కిలోలు విత్తనాలు అవసరం. బస్తాకు 30 కిలోలు కాయలు ఇస్తే అందులో 22 నుంచి 24 కిలోలు వస్తాయి. రెండు ఎకరాలు ఉన్న రైతులకు కనీసం 8 బస్తాల విత్తనాలు కాయలు సరఫరా చేయాలి. ఈ లెక్కను చూస్తే ఒక్కో రైతుకు ఎకరా కూడా విత్తనాలు పూర్తిస్థాయిలో అందరి పరిస్థితి. ఈ ఏడాది వాతావరణ శాఖ విస్తారంగా వర్షాలు పడతాయని చెబుతున్నది. వేరుశనగ విత్తన రాయితీ పెంచడంతోపాటు వేరుశనగ విత్తనాలు సరపర కూడా పెంచాలని చేయాలని రైతులు కోరుతున్నారు.

నేటి నుంచి ఆర్బికేల్లో రిజిస్ట్రేషన్లు...

- మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

నేటి నుండి రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తనాలు రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఆర్‌బికే అసిస్టెంట్లు విత్తనాలు కావలసిన రైతులకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలిచ్చాం. విత్తన పంపిణీలో ఎస్సీ, ఎస్టీ, కౌలు రైతులకు మొదటి ప్రాధాన్యతి ఇవ్వాలని ఉన్నత అధికారులు సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఏం జరుగుతోంది..?

- విచారణ కమిటీ పరిశీలన
- ప్రభుత్వానికి నివేదిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై గత కొద్ది నెలలుగా పలు ఆరోపణ నైపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంచే విచారణ కమిటీ మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి ప్రజల్లో ఇబ్బంది ప్రజలకు ఎలాంటి వైద్యం అందుతోందనే అంశంపై చిత్తూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో విచారణ కమిటీ రోగులను అడిగి తెలుసుకుంది. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెక్రటరీ హెల్త్ డైరెక్టర్ ఆదేశాల మేరకు చిత్తురు ప్రభుత్వ ఆసుపత్రి గత కొద్ది రోజులుగా ఉన్న ఆరోపణ మీద విచారణ కమిటీ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి చేరుకున్నారు విచారణ ప్రారంభించారు. ఆస్పత్రిలో ఉన్న రోగుల వద్ద విచారించి ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా విషయాల మీద ప్రజలను అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి

ప్రభుత్వ ఆసుపత్రిలో విచారణ చేస్తున్న కమిటీ సభ్యులు

నివేదిక పంపిస్తామని తెలిపారు. పలువురు రోగులు, ప్రజలు అపోలో యాజమాన్యం రోగుల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విచారణ కమిటీ దృష్టికి తీసుకుపోయినట్లు తెలుస్తోంది. నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తిరుపతి, వేలూరు ఆసుపత్రికి రెఫెరల్ చేస్తున్నారంటూ విచారణ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి విచారణ కమిటీ సభ్యులు డిఎస్‌హెచ్ జాయింట్ కమిషనర్ రమేశ్‌నాథ్, డిప్యూటీ కమిషనర్ రమేశ్ కిషోర్, సెక్రటరీ పద్మాకుమారి, ఈఈ విజయభాస్కర్, బయో మెడికల్ ఇంజినీర్ సందీప్ రెడ్డిల బృందం ప్రభుత్వం కమిటీ నియమించింది. వీరు ఆసుపత్రిని తనిఖీ చేస్తున్నారు. ఇటీవల కాలంలో తెలుగుదేశం కార్యకర్త బీసీ నాయకులు మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం కుమార్తె టిడిపి మహిళా నాయకులురాలు దుర్గా మరణించడంతో ప్రభుత్వానికి నివేదిక ఆసుపత్రిలో జరుగుతున్న నిర్లక్ష్యంగా గురించి నివేదికను పంపారు. దీంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి మీద ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా షణ్ముగం కమిటీ వద్దకు హాజరై సాక్షాదారాలతో కూడిన నివేదికలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపోలో ఆసుపత్రి వద్ద ప్రభుత్వ ఆసుపత్రి కావాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారని అపోలో యాజమాన్యం ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వైద్యసేవలు అందించడం లేదని ఫిర్యాదు చేశారు.

నిజాయితీ చాటుకున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రోడ్డుపై దొరికిన సుమారు రూ.2.50లక్షలు విలువ గల 25 గ్రాముల బంగారు చైన్‌ను బాధితురాలికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు కానిస్టేబుల్ అన్వర్ బాష. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటలకు చిత్తూరు పట్టణంలోని షర్మన్ స్కూల్‌కు ఎదురుగా ఉన్న యూనియన్ బ్యాంకులో తన వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చిన 190 రామాపురానికి చెందిన మునిలక్ష్మి పనులను పూర్తి చేసుకొని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో పొరపాటున ఆమె బంగారు చైన్‌ను బ్యాగ్‌లో పెట్టుకోబోయి బ్యాంక్ బయట జారవిడుచుకొని వారి గ్రామానికి వెళ్ళిపోయారు. అదే సమయంలో జిల్లా ఎస్పీ బంగ్లాలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అన్వర్ బాష డ్యూటీ నిమిత్తం అటుగా వెళ్తూ బంగారు చైన్‌ను గమనించి ఆ చైన్‌ను తీసుకొని చిత్తూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడ ఎవరైనా ఫిర్యాదు చేసారా అని తెలుసుకొని, అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సిసి కెమెరాల ద్వారా పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ సీసీ టీవీ ఫుటేజ్‌లో ఒక మహిళ తన గొలుసును పొరపాటున జారవిడిచినట్లు నిర్ధారించారు. మంగళవారం ఉదయం బాధితురాలైన మునిలక్ష్మి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర ఆమె చైన్ గురించి చెప్పిన వివరాల ప్రకారం ఆమెదేనని ధృవీకరించి జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా ఆమె అందజేశారు. కానిస్టేబుల్ అన్వర్ బాషా నిజాయితీని ప్రశంసిస్తూ ఇలాంటి ఉత్తమ ప్రవర్తన ప్రతి పోలీసు సిబ్బందికి మార్గదర్శకంగా నిలవాలని, అన్వర్ బాషా చూపిన నిజాయితీ ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ అభినందించారు.

బాధితురాలికి గోల్డ్ చైన్ అందిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు

పారదర్శకంగా నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టి రేషన్ కార్డుదారులకు నిత్యావసరాలను పారదర్శకంగా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం ఎమ్మెల్యే ఇరువారంలోని చౌక దుకాణాన్ని తనిఖీ చేసి రేషన్ పంపిణీని పరిశీలించారు. కార్డుదారులకు ప్రభుత్వం నిర్దేశించిన రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎండీయు వాహనాల పేరుతో రేషన్ బియ్యాన్ని భారీగా పక్కదారి పట్టించారని, వాహనాల కోసం కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంత్ నగర్‌లో చంద్రబాబు నాయుడు కాలనీని సందర్శించారు. స్థానికంగా మురుగు కాలువలు నిర్మించడానికి అవసరమైన అంచనాలు రూపొందించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ అశోక్ పాల్గొన్నారు.

వరల్డ్ బైసికిల్ డే ర్యాలీ విజయవంతం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వరల్డ్ బైసికిల్ డే ర్యాలీ విజయవంతమైనట్లు డాక్టర్ భరత్, డాక్టర్ జయంత్, అడ్వకేట్ ఏలుమలై, సురేందర్‌రెడ్డిలు తెలిపారు. వరల్డ్ బైసికిల్ డే పురస్కరించుకొని వినోద్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆరోగ్యం కోసం ప్రతిరోజు సైకిల్ తొక్కడం ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సతీమణి హర్షిత పాల్గొని సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

మొదటి పేస్‌లో నాలుగు యోగా కార్యక్రమాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో మొదటి పేస్‌లో నాలుగు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్‌తో కలసి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, మండల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, డ్వామా నుండి ఏపిఓలు, డిఆర్డీఏ ఏపిఎంలు, ఎంఈఓలతో అంతర్జాతీయ యోగా (యోగంధ్రా ప్రచారం 2025) నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి పేస్‌లో జిల్లాలో నాలుగు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో యోగ కార్యక్రమాలు నిర్వహించుటకు అనువైన 3,4 ప్రాంతాలను (స్కూల్, కమ్యూనిటి భవనం, పక్షన్ హాల్, కళాశాల) వంటివి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు మండల ప్రత్యేక అధికారులు గుర్తించాలని ఆదేశించారు. మాస్టర్స్ ట్రైనర్స్ మండల స్థాయిలో ట్రైనింగ్ ఇవ్వాలని, మండలాలలో ట్రైనింగ్ పొందిన వారు ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో 3 నుంచి 5రోజుల వరకు ప్రతి బ్యాచ్‌కి 50మందికి చొప్పున యోగాలో శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల స్థాయిలో

మాస్టర్ ట్రైనర్స్ ఇప్పటివరకు ఎంతమందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, సీనియర్ సిటిజన్స్‌తో పాటు డ్వాక్రా మహిళలకు, స్కూలు పిల్లలు కూడా యోగపై శిక్షణ ఇవ్వాలన్నారు. మాస్టర్ ట్రైనర్స్‌కు సంబంధించి సచివాలయల వారిగా వారి పేర్లు ఫోన్ నెంబర్లు మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రతి సచివాలయానికి ఒక పీఈటీని నియమించాలని సర్వ శిక్ష అభియాన్ పీఓను ఆదేశించారు. జిల్లాలో యోగంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలమన్నారు. పదో తేదీలోగా సీనియర్ సిటీజన్స్ ఫోన్ నెంబర్లు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

రకరకాల యాప్‌లు రద్దు చేసి ఒకే యాప్ పెట్టాలి : యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- పూతలపట్టు: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పలు రకాల యాపులు రద్దు చేసి ఒకే యాప్ పెట్టాలని ఆ యూనియన్ గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం పూతలపట్టులో జరిగిన అంగన్వాడీల సమావేశంలో ఆయన అంగన్వాడీల సమస్యలపై గళమెత్తారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్లక్ష్యం చేయడం మానుకొని బలోపేతం చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గత 55 సంవత్సరాలుగా కోట్లాదిమంది లబ్ధిదారులకు సేవలందిస్తున్న అంగనవాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీలకు సంక్షేమ పథకాల అమలు చేస్తామని చెప్తూనే గతంలో సాధికారత సర్వేలో అంగన్వాడీ ఉద్యోగులని సిస్టంలో గుర్తించడంతో వారికి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రాజెక్టులో కూడా స్థానికంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వాటి పరిష్కారం కోసం ప్రాజెక్టు స్థాయిలోనూ మరియు జిల్లా స్థాయిలోనూ సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో అంగన్వాడీల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు జ్యోతిరావు, యూనియన్ నాయకులు వనజ, హేమలత, నీరజ పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

త్వరలో సురక్షిత తాగునీటిని అందిస్తాం..

ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనూష

మూసి ఉన్న ఆరో ప్లాంట్

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నెల్లిమంద పంచాయతీ ఎగువపల్లి గ్రామంలో ఏడాది క్రితం నిర్మించి ప్రారంభించి ఆపై ఆర్వో ప్లాంట్‌కు నీటి సరఫరా చేసేందుకు పైప్‌లైన్ వేయకపోవడంతో ఆర్వో ప్లాంట్ మూసివేత అన్న శీర్షికన ప్రజాశక్తిలో గత నెల 24వ తేదీ వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనూష ప్రజాశక్తితో మాట్లాడుతూ పైప్ లైన్ వేసేందుకు జడ్పీ నిధుల కోసం ప్రతిపాదనలు పంపామని మంజూరు కూడా అయ్యాయని త్వరలో పైప్‌లైన్ వేసి ఆర్వో ప్లాంట్‌కు కనెక్షన్ ఇచ్చి ఈ ప్రాంత ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిస్తామని తెలిపారు.

టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.54 లక్షలు విరాళం

ప్రజాశక్తి- తిరుమల: టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.54లక్షలు విరాళం అందించారు. కర్ణాటక రాష్ట్రం మంగుళూరుకి చెందిన విద్యా రవిచంద్రన్ మంగళవారం డిడిలు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి అందజేశారు. దాతను అభినందించిన అదనపు ఈఓఅభినందించారు.

ఇన్‌ఛార్జి తహశీల్దారుగా తులసిరామ్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూ రు మండలానికి ఇన్‌ఛార్జి తహశీల్దారుగా తులసిరామ్‌ను నియమిస్తూ జిల్లా అధికారుల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఇదే కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్నారు. గతంలో ఇక్కడ తహశీల్దా రుగా వున్న చంద్రశేఖర్ మే 31వ తేదీ ఉద్యోగ విరమణ చేశారు.

కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కిశోర బాలికలకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వెదురు కుప్పం అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలు వారి హక్కులు ఎలా వినియోగించుకోవాలో సూపరువైజరు భారతి వివరిం చారు. కిశోరి బాలికలు సాధికారత దిశగా ఎలా కృషి చేయాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ హైమావతి, అంగన్‌వాడీ కార్యకర్త జయసుధ నీరజ స్థానిక కిశోర బాలికలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై కళాజాతా నిర్వహిస్తున్న దృశ్యం

ఎయిడ్స్‌పై కళాజాతా

ప్రజాశక్తి - యాదమరి: కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్, టీబీపై కళాజాతా నిర్వహించారు. చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్, టీబీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా కళాజాతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంతలు, తిరునాళ్ళ, జాతరలు జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో వారికి అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా వ్యాప్తంగా ఈ కళాజాతా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన యాదమరిలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలు అధికంగా గుమికూడిన ప్రదేశంలో యాదమరి సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృంద సభ్యులు ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది? దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి? టీబీ జబ్బు అంటే ఏమి? దాని బారిన పడకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలి ? అనే విషయాల గురించి పాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా వినిపించారు. ఈ కార్యక్రమంలో యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సూపరు వైజర్లు సెల్వరాణి, లక్ష్మీపతి కళాబృంద సభ్యులు సద్దాం ద్రాక్షాయణి, సెల్వి పాల్గొన్నారు.

గంగ జాతర ప్రారంభం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండలంలోని తగ్గు వారి పల్లిలో మంగళవారం గంగ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గంగమ్మకు అంబలి పోసి సాయంత్రం పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం రాత్రి గంగమ్మ శిరస్సు ప్రతిమను గ్రామ వీధుల్లో ఊరేగించి నడివీధిలో ప్రతిష్టించారు. బుధవారం సాయంత్రం నిమజ్జనం చేయనున్నట్లు గంగమ్మ జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

గంగవరం: మండల కేంద్రం గంగవరంలో గంగ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి సర్వాంగ సుందరంగా అలంకరించిన అమ్మవారి శిరస్సును గ్రామంలో బాణసంచా, డప్పు వాయిద్యాలు, పూల గెరిగే , సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగించారు. అమ్మవారి శిరస్సు ప్రధాన ఆలయానికి తీసుకొచ్చారు. మండల పరిధిలోని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త ల ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టుచీర సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . పందిళ్లు వేసి ఆలయ ప్రాంగణంలో ఉచిత తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

భాగవతారిణిని సన్మానిస్తున్న దృశ్యం

భగవతారిణినికి సన్మానం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్‌పురం మండలంలోని ఎస్ఆర్ పురం పుల్లూరు క్రాస్ లోని ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయం వద్ద మహాభారత ఉత్సవాల్లో భాగంగా మహాభారతాన్ని భగవతారిణి డాక్టర్ విజయ కుమారి వివరించే విధానం భక్తులను ఆకట్టుకుంది. భగవతారిణి డాక్టర్ విజయ కుమారిని ఎస్ఆర్ పురం పరిసర ప్రాంత భక్తులు దుశ్శాలువతో సన్మానించారు. భక్తులు ద్రౌపది అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వేణు నాయుడు, రాజశేఖర్ నాయుడు, నారాయణస్వామి నాయుడు ఎత్తు రాజుల నాయుడు, కేశవులునాయుడు, సుదర్శన్ నాయుడు, సుబ్రహ్మణ్యనాయుడు, మాధవ నాయుడు, బ్రహ్మనాయుడు, గోవర్ధన్ మండడి, స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య పాల్గొన్నారు.

యోగాడే పోటీలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశ మందిరంలో మండల స్థాయిలో యోగా పోటీలు ఎంపీడీవో నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన చిన్నారులు, యువకులు యోగాసనాలు వేశారు. వారిలో బాగా ఆసనాలు వేసిన వారిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి లక్ష్మీదేవి, బాల సోము, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పట్టు కోసం వైసిపి.. పరువు కోసం టిడిపి పాట్లు!

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :

ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్టలో పట్టు కోసం వైసిపి, పరువు కోసం టిడిపి రెండు పార్టీలు ప్రయత్ని స్తున్నాయని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిగా అభిమానించే కొత్తపల్లి, కొత్తపల్లి మిట్టలో గత ఎన్నికల్లో వైసిపి పట్టు కోల్పోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా టిడిపి పుంజుకుంది. దీంతో క్రమక్రమంగా కొత్తపల్లి వైసిపి నాయకులు పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే ఈమధ్య మూడు నెలల కాలంలో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి దాదాపు నాలుగు సార్లు పర్యటించారు. రెండు రోజుల క్రితం 'వెన్నుపోటు' గోడ పత్రిక ఆవిష్కరణ సైతం కొత్తపల్లి మిట్టలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహించడం గమనార్హం. అయితే గతంలో ఎన్నడు లేని విధంగా 49. కొత్తపల్లి మిట్టలో టిడిపి జెండాలు రెపరెపలాడి కొత్తపల్లి పంచాయతీలో మెజార్టీ సంపాదించు కున్న టిడిపి అదే పట్టును అలాగే కొనసాగించాలని గట్టిగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఈ నెల నాలుగవ తేదీ సైతం వెన్నుపోటు కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి సూచనలతో 49. కొత్తపల్లి మిట్ట నుంచి గంగాధర్ నెల్లూరు మండల కేంద్రానికి భారీ ర్యాలీ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఇప్పటికే వైసిపి కొత్తపల్లి పంచాయతీలో పుంజుకుంది. నేడు నిర్వహించున్న ర్యాలీతో మరింత పట్టు బిగించాలని వైసిపి ఆలోచనలో వుంది. ఇక టిడిపి ఎలా స్పందిస్తుందో వేచి చూడాలని స్థానికులు పేర్కొంటున్నారు.

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గంగమ్మ జాతరల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. చిత్తూరు నగర పాలక పరిధిలో ఇరువారం, ప్రశాంత్ నగర్, 190 రామాపురంలో ప్రతిష్ఠించిన గంగమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, హారతులు ఇచ్చి పూజలు చేశారు. ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువాలతో సత్కరించారు. 190 రామాపురంలో జాతర సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జీజేఎం ఛారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, టిడిపి నాయకులు వసంత్ కుమార్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్, డివిజన్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

మాట్లాడుతున్నఎమ్మెల్యే థామస్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ప్రతిపక్ష హోదా లేకుండా వైసిపికి ప్రజలు బుద్ధి చెప్పిన మారరా?' అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం గంగాధర నెల్లూరు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, కూటమి నాయకులు కోదండ రెడ్డి, హరీష్ యాదవ్, నియాజ్ అలీ, జీవరత్నం, రాంబాబు రెడ్డి, జ్యోతి యాదవ్, నీరజాక్షుల రెడ్డి, పాలసముద్రం ఇందిరమ్మ, జయశంకర్ నాయుడు, రుద్రయ్య నాయుడు, చంగల్రాయ్ యాదవ్, లోకనాథ్ రెడ్డి, అరుల్ నాదన్, శివ ప్రసాద్, పాల్గొన్నారు.

పలమనేరు: కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసిపి ధర్నాల డ్రామా ఆడుతోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. నేడు వైసిపి చేపట్టనున్న వెన్నుపోటు దినంపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తొలి ఏడాది 10 శాతం హామీలను కూడా నెరవేర్చని జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.

కుప్పం టౌన్ : 'వెన్నుపోటుకు చిరునామా వైసీపీ అని, అలాంటి పార్టీకి వెన్నుపోటు దినోత్సవం జరిపించే అర్హత ఎక్కడ ఉంది?' అంటూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రజల పక్షాన నిలిచి, ప్రజా సమస్యలపై పోరాడి, ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని అయినా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, కుప్పం మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, కడా కమిటీ సభ్యురాలు సుగుణమ్మ, శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా భాస్కర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండల ఎంపీడీవోగా భాస్కర్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ఖాదర్ బాష గతనెల 31న ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ప్రస్తుతం పెద్దపంజాణి మండలంలో మండల కార్యాలయంలో పని చేస్తున్న తనను ఉద్యోగోన్నతిపై పభుత్వం నియమించిందని తెలిపారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలంలోని గోవిందపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వెంకటాచలం, మిట్టపల్లి గ్రామానికి చెందిన రామక్క అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న రామకుప్పం మండల టిడిపి నేతలు వారి భౌతిక కాయలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు పది వేల రూపాయలు చొప్పున దహనక్రియలకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, రామకృష్ణప్ప, జయశంకర్, విశ్వనాథ్, నరసింహులు, సుబ్రీ,శ్రీనివాసులు ,వెంకటాచలం, విజయ్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, అవినాష్, శంకరాచలం, ఆదిల్, మహేంద్ర నాయుడు, సురేష్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సుఖ వ్యాధులపై కళాజాతా

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: సుఖ వ్యాధులపై కళాజాత ప్రదర్శన మండల కేంద్రంలోని నాలుగు కూడలిలో మంగళవారం కళాజాత బృందం నాగరాజా ఆధ్వర్యంలో జానపద కళాకార రూపంలో సుఖ వ్యాధుల పట్ల పాటలు పాడి వినిపించారు సుఖ వ్యాధులు సోకే విధానం, వాటిని రాష్ట్ర ప్రభుత్వం నిర్మూలించేందుకు చేపడుతున్న చర్యలను పాటల రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ బాబు, కళాజాత బృందం ద్రాక్షాయణి, సద్దాం

ల్యాబ్ టెక్నీషియన్ భువన పాల్గొన్నారు.

మా కళాశాలలోనే చేర్పించండి..

అడ్మిషన్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో ప్రిన్సిపాల్ పిలుపు

ప్రజాశక్తి-సోమల: సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక బృందం అడ్మిషన్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను మంగళవారం నిర్వహిం చారు. మండలంలోని పలు పంచాయతీలు, సదుం మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా తిరుగుతూ పదవ తరగతి పాసైన విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల బ్యాగ్, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన బోధన తదితర విషయాలను వివరించి పిల్లలను తమ జూనియర్ కళాశాలలో చేర్పించాలని కోరుతూ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు ఉన్నారని ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి ఐఎఫ్‌బి ప్యానెల్ ద్వారా పాఠాలు బోధిస్తామని విశాలవంతమైన తరగతి గదులు, డెస్కులు

అడ్మిషన్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న కళాశాల సిబ్బంది

ఉన్నాయని తెలుపుతూ కరపత్రాల ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఊటుపల్లి, తిమ్మానాయన పల్లి, ఎం వడ్డిపల్లి, నంజంపేట, అడుసుపల్లి, సోమల, గ్రామాలలో కరపత్రాలు ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

టీబీ రహిత దేశంగా మార్చాలి: సిహెచ్‌వో

ప్రజాశక్తి - యాదమరి: టీబీ రహిత దేశంగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని సిహెచ్‌వో లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. జాతీయ క్షయ నిర్మూలన ముక్తభారత్ అభియాన్ నిర్వహణలో భాగంగా యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు సురేఖ, సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది తో కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్‌ఓ మాట్లాడుతూ భారతదేశాన్ని టీబీ రహిత దేశంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతోనే దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు వారాల నుంచి దగ్గు, తరచూ జ్వరం రావడం, ఆకస్మికంగా బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉన్న వ్యక్తిని టీబీ జబ్బుగా అనుమానించవచ్చన్నారు. క్షేత్ర స్థాయిలో అలాంటి వ్యక్తులను

ర్యాలీ నిర్వహిస్తున్న యాదమరి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది

గుర్తించి వారిని గల్ల పరీక్షకు పంపాలన్నారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైతం గల్ల పరీక్ష చేస్తారని అనుమానితులను గుర్తించి పరీక్షలకు పంపాలని సూచించారు. ఒక టీబీ రోగి నిర్లక్ష్యం వహిస్తే ఆ నివాస గృహం పక్కన 15 మందికి ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరువైజర్లు సెల్వరాణి, లక్ష్మీపతి, టీబీ సూపరువైజర్లు శివకుమార్, ప్రకాష్, ఎంఎల్‌పి హెచ్ఎస్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీ పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రాయితీతో పశువుల దాణాను రైతులందరికీ పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో రాయితీ పశువుల దాణా పంపిణీని ఏడీ ఆసిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో పశువుల దాణాను పంపిణీ చేస్తోందని 50 శాతం సబ్సిడీ పోగా 555 రూపాయలు నగదు చెల్లించిన వారికి సబ్సిడీ రాయితీ పశువుల దాణాను అందిస్తున్నామని తెలిపారు. మండ లానికి 40 టన్నుల పశువుల దాణా వచ్చిందని రెండో దఫాకు ప్రతి పాద నలు సిద్ధం చేస్తు న్నా మని ప్రతి రైతుకు పశువుల దాణా అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్

రాయితీ పశువుల దాణా పంపిణీ చేస్తున్న నాయకులు

విండో అధ్యక్షు లు హేమచంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, టిడిపి మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్, నాయకులు జనార్ధన గౌడ్, గురజాల సూరి నాయుడు, రాధాకృష్ణన్ నాయుడు, రాజేంద్ర నాయుడు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

జాగ్రత్తలు పాటించాలి

వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి -సోమల: దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సోమల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మలేరియా మాసోత్సవాలలో భాగంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి అన్నారు. ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దోమల ద్వారా ముఖ్యంగా బోదకాలు, మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయని, దోమ పిల్లల పెరుగుదలను నివారించడం, పెద్ద దోమల నియంత్రణ , దోమ కాటు నుండి రక్షణ పొందడం ఎలా? అని వివరిం చారు. నీటి తొట్టెలలో పెరిగే లార్వా నిర్మూలన, తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి దోమల నివారణ కు కృషి చేయాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకొని రక్త పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అమరనాథ్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -గుడుపల్లి: మండలం ఖరీఫ్ 2025 సీజన్‌కు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను అన్ని రైతు సేవా కేంద్రాలలో బుధవారం నుండి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు మంగళవాకం తెలిపారు. గుడుపల్లి మండలానికి 420 క్వింటాళ్లు వచ్చాయన్నారు. ఒక బ్యాగు కె 6 రకం 30 కేజీల వేరుశనగ విత్తనాల పూర్తి ధర రూ. 2,790 అవుతుందని రైతుకు ఒక బ్యాగుకు 40 శాతం సబ్సిడీ రూ .1116 మొత్తం సబ్సిడీ పోను రూ.1674కు విత్తన 30 కేజీల బస్తాను రైతులకు ఇస్తారని తెలిపారు. నేటి నుండి అగరం, బెగ్గిలపల్లి, దాసమానపల్లి, గుండ్ల సాగరం కనమనపల్లి కుప్పిగానపల్లి, చిన్నగొల్లపలి, యామగానపల్లిలో, గురువారం గుడుపల్లి, సోడిగానిపల్లి, కంచి బంధార్లపల్లి కొడతనపల్లి, పొగురుపల్లిలో పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం పిబి వాడ, శెట్టిపల్లి, సంగనపల్లిలలో పంపిణీ చేస్తారన్నారు. ఈ నెల 9వ తేదీ చీకటిపల్లి, ఓయన్ కొత్తూరులలో పంపిణీ చేస్తారని తెలిపారు. బయోమెట్రిక్ విధానంలో రైతులు తమ ఆధార్, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ నెంబర్ తీసుకొని వెళితే రిజిస్ట్రేషన్ చేసి విత్తనాలు ఇస్తారని తెలిపారు. ఏ యే సర్వే నెంబర్లలో

పంపిణీకి సిద్ధంగా వున్న వేరుశనగ విత్తనాలు

విత్తనాలు వేస్తారో చెప్పి, ఆ సర్వే నెంబర్లలో కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. తీసుకున్న వారు పంట వెయ్యకపోతే ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని హెచ్చరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రైం న్యూస్

గుర్తు తెలియని వాహనం ఢీ

యువకుడికి గాయాలు

ప్రజాశక్తి -బంగారుపాలెం: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. సిఐ శ్రీనివాసులు కథనం మేరకు..బంగారుపాలెం మండలం కొత్తపల్లి ఫ్లైఓవర్ వద్ద తగ్గువారిపల్లి పంచాయతీ చెందిన దొరై కుమారుడు మురుగేష్ (30) రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో మురుగేష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేపట్టి మెరుగైన చికిత్స కోసం చిత్తూరుకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

75 శాతం హామీలు పూర్తి: ఎమ్మెల్యే

-బంగారుపాళ్యం: చెప్పిన హామీలు 75 శాతం పూర్తి చేశామని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ జూన్ 4న ప్రజలను వెన్నుపోటు దినంగా వైసిపి పిలుపు నిచ్చిందని రాక్షస పాలన నుండి రాజన్న పాలన కోసం ప్రజలు ఇచ్చిన తీర్పుని గుర్తించకుండా వైసిపి ప్రజల్లో గుర్తింపు పొందేందుకు నానా అవస్థలు పడుతోందన్నారు. సంవత్సరం పాలన పూర్తయ్యేసరికి చెప్పిన హామీలను 75 శాతం నెరవేర్చామని మిగిలి 25 శాతం ఆగస్టు నెల పూర్తయ్యేలోపు నెరవేరుస్తామని తెలిపారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్మోహన్ రెడ్డి అని తల్లిని చెల్లిని కు టుంబ సభ్యులను తాను రాజకీయలలో ఎదిగిన కాంగ్రెస్‌ను వెన్నుపోటు పొడి చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ధరణి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హేమచంద్ర, భాస్కర్ నాయుడు , గురుజాల సూరి నాయుడు, గిరిబాబు పాల్గొన్నారు.

ఆకాశంలో కనువిందు చేస్తున్న ఇంద్ర ధనస్సు

కనువిందు చేసిన ఇంద్రధనస్సు

ప్రజాశక్తి -సోమల:

మండల కేంద్రమైన సోమలలో మంగళ వారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వర్షం కురవడం పది నిమిషాలు తర్వాత ఆగిపోయింది. వర్షం ఆగిపోయిన తరువాత తూర్పు దిక్కున ఇంద్రధనస్సు ఆకాశంలో కనిపించడంతో ప్రజలు పిల్లలు ఆసక్తిగా తిలకించారు. ఇంద్రధనస్సును చూస్తూ ప్రజలు తమ సెల్ ఫోన్ కెమెరాలలో బంధించారు.

జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - వి కోట : మండల కేంద్రమైన వి కోట లో వెలిసిన శ్రీ పెద్దపల్లి గంగమ్మ వారి జాతర ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పెద్దపులి గంగమ్మ జాతరలో భాగంగా సోమవారం రాత్రి సర్వాంగ సుందరంగా అలంకరించిన అమ్మవారి శిరస్సును పట్టణ పురవీధుల్లో వేడుకలు, డప్పు వాయిద్యాలు, పూల గెరిగే , సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి పూజ నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారి శిరస్సు ప్రధాన ఆలయానికి చేరుకుంది. దేవాలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త కార్తికేయ ఆధ్వర్యంలో పాలక మండల సభ్యులు భక్తులకు భారికేట్లు నిర్మించి, చలువ పందిళ్లు వేసి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉచిత తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు జాతర ఊరేగింపు సందర్భంగా ఎటువంటి అసాంఘిక సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లు మార్పు

ప్రజాశక్తి - తిరుమల: శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టు నుండి కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను తాత్కాలికంగా శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరి, భూదేవి కాంప్లెక్స్‌కి మార్చాలని టిటిడి నిర్ణయించింది. ఈ మేరకు ఈ నూతన కౌంటర్లు శుక్రవారం సాయంత్రం నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో అందుబాటులోకి రానున్నాయి. ఇదే అంశానికి సంబంధించి టిటిడి ఈవో జె. శ్యామలరావు మంగళవారం సాయంత్రం వర్చువల్ సమావేశం ద్వారా టిటిడి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, తిరుపతి జేఈవో వి. వీరబ్రహ్మం, టీటీడీ ఇన్‌చార్జి సీవీఅండ్ఎస్‌వో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, సీఈ సత్య నారాయణ, ఎస్ఈలు మనోహరం, వెంకటేశ్వరులు, జీఎం (ట్రాన్స్‌పోర్ట్) శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం సాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-వెంకటగిరి టౌన్ : విజయవాడ సెక్రటేరియట్లో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్‌ను యానాదుల సంక్షేమ సంఘం బృందం మంగళవారం కలిసి పలు సమస్యలతో కూడిన అర్జీ ఇచ్చారు. యానాదులకు ఆధార్, రేషన్ కార్డులు, 30 కేజీల బియ్యం కార్డులు ఇవ్వాలని, గిరిజన గురుకులాల్లో సమస్యల గురించి వివరించడం జరిగింది. మల్లికార్జున నాయక్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పెంచలయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల చెంచు మల్లికార్జున రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మలికి చెంచయ్య, చలంచర్ల రవీంద్ర, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.